CBSE PORTAL
www.cbseportal.com

# ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం

# ద్వితీయ భాష - తెలుగు : భాగం – II

## మాదిరి ప్రశ్నపత్రం

**సమయం : 3 గంటలు** **మార్కులు : 100**

**సూచన : 1. ప్రశ్నపత్రం ప్రకారం వరుసక్రమంలో సమాధానాలు రాయాలి.**

**2. ఒక్క మార్కు ప్రశ్నల జవాబులను కేటాయించిన ప్రశ్న క్రింద వరుస క్రమంలో రాయాలి.**

**I.** క్రింది పద్యాలలో **ఒక పద్యానికి** ప్రతిపదార్థ తాత్పర్యాలను రాయండి.

(1 × 8 = 8)

1. అది సభయే ప్రియం బెసcగ నార్యులు నిల్వరయేని? నార్యులే
మదిc దలcపంగ వారలు సమంచిత ధర్మము వల్కరేని? న
ట్టిదియును ధర్మువే తగ ఘటించిన నిక్కము లేద యేనిc ? దాc
బదిలపునిక్కమే యొక నెపంబిడు చొప్పగునేని భూవరా!

2. ఫలములచేతc గొన్నిటిని; బల్లవసంతతిచేతc గొన్నిటిన్
సలలిత సౌఖ్యదాయియగు ఛాయనుగొన్నిటి; వేవిధాల నీ
యిలను ననేకజీవుల కహీనసుఖంబిడు వృక్ష రాజముల్
బలువడి బీకివైచితె? తుఫాన! వినాశము చేసివైచితే?

**II.** క్రింది వానిలో **ఒక ప్రశ్నకు** 20 పంక్తులలో సమాధానం రాయండి.

(1 × 6 = 6)

1. బెజ్జమహాదేవి పరమశివున్ని కుమారునిగా భావించి పెంచిన వైనాన్ని పరిశీలించండి.

2. అన్నదాతగా రైతును గురించి కవి వర్ణించిన విధానాన్ని రాయండి.

Downloaded from: www.cbseportal.com Courtesy: Telangana Board

CBSE PORTAL
www.cbseportal.com



**III.** క్రింది వానిలో **ఒక ప్రశ్నకు** 20 పంక్తులలో సమాధానం రాయండి.

(1 × 6 = 6)

1. హరిజనోద్యమంలో అరిగె రామస్వామి పాత్రను చర్చించండి.
2. స్వాతంత్ర్యోద్యమంలో విప్లవ మార్గంలో పయనించిన స్త్రీలను గురించి రాయండి.

**IV.** క్రింది వానిలో **రెండు ప్రశ్నలకు** 15 పంక్తులలో సమాధానం రాయండి.

(2 × 4 = 8)

1. దుష్ట పంచాయితి నాటిక ఇతివృత్తాన్ని రాయండి.
2. చంద్రం పాత్రను వివరించండి.
3. రామయ్య వ్యక్తిత్వాన్ని వర్ణించండి.
4. అహింస గెలుపును చర్చించండి.

**V.** క్రింది వానిలో **రెండింటికి** సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి.

(2 × 3 = 6)

1. ధర్మసుతు చందమును విదితంబు నీకు.
2. తల్లి పాముల నేల ధరియింపవచ్చు.
3. ధరణీ భాగంబున శాంతిరో.
4. షవర్ బాత్‌లా వర్షం.

**VI.** క్రింది వానిలో **రెండింటికి** సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి.

(2 × 3 = 6)

1. వాన వరదకు మట్టికొట్టుకు పోతే.
2. ఆసక్తంతా బస్తీమీద ఆశంతా ఆస్తిమీద.
3. ఎప్పటికీ అహింసే గెలుస్తుంది.

Downloaded from: www.cbseportal.com Courtesy: Telangana Board

CBSE PORTAL
www.cbseportal.com



4. ఎక్కడవేసిన గొంగడి అక్కడనే వుంది.

**VII.** క్రింది వానిలో **రెండింటికి** సంగ్రహ సమాధానాలు రాయండి.

(2 × 2 = 4)

1. పొసగని మాటల వల్ల వచ్చే అనర్థాలు ఏమిటి?
2. బెజ్జ మహాదేవి లింగమూర్తికి స్నానం చేయించిన తీరు తెలుపండి.
3. హరిజనుల దీనస్థితిని రాయండి.
4. మనిషి మంచివాడయితే కలిగి ప్రయోజనాలు ఏమిటి?

**VIII.** క్రింది వానిలో **రెండింటికి** సంగ్రహ సమాధానాలు రాయండి.

(2 × 2 = 4)

1. సంస్కృతి అంటే ఏమిటి?
2. అరిగె రామస్వామి చేసిన సంస్కరణలు ఏవి?
3. కవి కలానికున్న శక్తి ఎట్టిది?
4. జీనియా పువ్వుల అందాలను తెలుపండి.

**IX.** క్రింది ప్రశ్నలలో **ఆరింటికి** ఒక వాక్యంలో సమాధానం రాయండి.

(6 × 1 = 6)

1. సౌజన్యానికి నిధి ఎవరు?
2. పాల్కురికి సోమన ఏ శతాబ్ది వాడు?
3. 'నిజాము భూమి' అనే పద్యం ఎవరు రాశారు ?
4. శబరిమాత శతకం ఎవరి రచన?
5. తిరుమల శ్రీనివాసాచార్య ఎన్ని భువన విజయాలలో పాల్గొన్నాడు?
6. బుద్ధుడు ఎక్కడికి చేరుకున్నాడు?

Downloaded from: www.cbseportal.com Courtesy: Telangana Board

CBSE PORTAL
www.cbseportal.com



7. తొక్కుడుబండ ఎవరి కవితా సంపుటి ?

8. తిక్కన బిరుదులు ఏవి ?

**X.** క్రింది ప్రశ్నలలో **ఆరింటికి** ఒక వాక్యంలో సమాధానం రాయండి.

(6 × 1 = 6)

1. చరిత్ర దేనిని నమోదు చేస్తుంది?
2. ఇరివెంటి కృష్ణమూర్తి ఏ అంశంపైన డాక్టరేట్ చేశాడు?
3. అరిగె రామస్వామి ఆధ్యాత్మిక గురువు ఎవరు?
4. మఖ్దూం మొహియుద్దీన్ ఎవరు?
5. రావి భారతి జన్మస్థలం ఏది?
6. జయశ్రీ పత్రికను స్థాపించినది ఎవరు?
7. 'గుండీ' అనే పదం ఎట్లా వచ్చింది?
8. 'భారత ప్లేటో' అని ఎవరినంటారు?

**XI.** క్రింది వానిలో **ఒక దానికి** లక్షణాలు తెలిపి ఉదాహరణతో సమన్వయించండి.

(1 × 6 = 6)

1. శార్దూలం 2. ఆటవెలది 3. చంపకమాల

**XII.** క్రింది ప్రశ్నలలో **ఆరింటికి** ఒక వాక్యంలో సమాధానం రాయండి.

(6 × 1 = 6)

1. చంపకమాలలోని గణాలు ఎన్ని?
2. శార్దూల పద్యంలో యతిస్థానం ఏది?
3. కందపద్యంలోని మాత్రలు ఎన్ని?
4. సీస పద్యానికి అనుబంధంగా ఏ పద్యాలు రాయాలి?

Downloaded from: www.cbseportal.com Courtesy: Telangana Board

CBSE PORTAL
www.cbseportal.com



5. ప్రాస నియమం అంటే ఏమిటి?
6. గణం అనగా నేమి?
7. ఇంద్రగణాలు ఎన్ని?
8. హగణం ఏ గణం?

**XIII.** క్రింది వానిలో **ఒక దానికి** లక్షణాలు తెలిపి ఉదాహరణతో సమన్వయించండి. (1 × 6 = 6)

1. స్వభావోక్తి  2. ఛేకానుప్రాస  3. రూపక

**XIV.** క్రింది ప్రశ్నలలో **ఆరింటికి** ఒక వాక్యంలో సమాధానం రాయండి. (6 × 1 = 6)

1. ఉపమానం అంటే ఏమిటి?
2. 'శ్రీనాథు వర్ణించు జిహ్వాజిహ్వ' ఈ పాదంలోని అలంకారం ఏది?
3. ఉపమావాచకాలు ఏవి?
4. శబ్దాలంకారం అనగా నేమి?
5. రూపకాలంకారం ఉదాహరణ రాయండి.
6. ఉత్ప్రేక్ష అనగానేమి?
7. వృత్త్యనుప్రాసకు ఉదాహరణ తెల్పండి.
8. 'సూర్యుడు' పద్యంలోని అలంకారం తెల్పండి.

**XV.** ఈ క్రింది విషయాన్ని $^1/_3$ వంతు సంక్షిప్తీకరించండి. (1 × 6 = 6)

1914లో ధాకాలో జన్మించిన ఉజ్వల, విప్లవోద్యమంతో సంబంధమున్న జమీందారు కూతురు. 14 సంవత్సరాలు ఉన్నపుడు తండ్రి ఆమెను ఆయుధాలు చేరవేసే పనికి ఉపయోగించుకున్నాడు. ఉజ్వల తన మెట్రిక్యులేషన్ చదువు పూర్తి చేసుకున్న అనంతరం స్నేహితులను కలిసే నెపంతో విప్లవ సహచరులను

Downloaded from: www.cbseportal.com Courtesy: Telangana Board

CBSE PORTAL
www.cbseportal.com



చేరుకుంది. అక్కడున్న భవానీ భట్టాచార్య, రవి బెనర్జీ, మనోరంజన్‌లతో కలిసి డార్జిలింగ్ గవర్నర్‌ను రేసుకోర్టులో పేల్చివేసే ఎత్తుగడను వేసుకుంది. తృటిలో ఆ గురి తప్పిపోవడంతో ఎంతో చాకచక్యంగా పారిపోయినప్పటికీ చివరిగా పట్టుబడి జైలుకు వెళ్ళింది. విడుదలైన తరవాత నేతాజీ సైన్య విభాగాన్ని నడపటంలో పాలుపంచుకుంది. స్వాతంత్ర్యానంతర కాలంలో సమాజసేవ చేయడమేగాక 'పాల్ నికేతనం' అనే సంస్థను నడిపింది. 1948లో పేరుపొందిన విప్లవకారుడు భూపేంద్ర రక్షిత కిషోర్‌ను వివాహమాడింది.

**XVI.** (అ) క్రింద పేర్కొన్న పదాల ఆధారంగా చేసుకుని విద్యార్థి ప్రిన్సిపాల్‌తో సంభాషణను రాయండి. (5 మా.)

(ఎన్.సి.సి లో ప్రవేశం – కవాతు – ఆత్మవిశ్వాసం – ధన్యవాదాలు)

(ఆ) క్రింది ప్రశ్నలకు ఒక్క వాక్యంలో సమాధానాలు రాయండి. (5 × 1 = 5)

1. నామవాచకం అంటే ఏమిటి?
2. అవ్యయానికి ఒక ఉదాహరణ రాయండి.
3. 'శ్రీజ మంచి తెలివిగల పిల్ల' వాక్యంలో విశేషణం ఏమిటి?
4. 'వీడు అబద్ధాల పుట్ట' వాక్యంలో 'వీడు' అన్నది ఏ భాషాభాగం?
5. 'రాముడు రావణుని సంహరించాడు' వాక్యంలో 'సంహరించాడు' అన్నది ఏ భాషాభాగం?

✻ ✻ ✻ ✻ ✻

Downloaded from: www.cbseportal.com Courtesy: Telangana Board